RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 290 పేజీలు - 08 శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

## మేనత్తను గొడ్డలితో నరికి చంపిన దుండగుడు

**తొలి అక్షరం/ములుగు,సెప్టెంబర్11:** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇప్పలగూడెంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. మేనత్త కొండగొర్ల ఎల్ల(50)ను అదే గ్రామానికి చెందిన మేనల్లుడు కొండగొర్ల విజయ్ కుమార్ చంపేశాడు. మద్యం మత్తులో గొడ్డలితో దారుణంగా హత్య చేశాడు. జల్సాలు, మద్యానికి బానిసైన విజయ్ కుమార్ డబ్బులు ఇవ్వాలని మేనత్తను డిమాండ్ చేశాడు. నిరాకరించిన ఆమె ఆరుబయటకు వెళ్లగా రోడ్డుపై అతి కిరాతకంగా గొడ్డలితో హతమార్చాడు. రక్తపు మడుగులో పడి ఉన్న ఎల్లమ్మ మృతదేహాన్ని చూసి స్థానికులు నిర్ఘాంతపోయారు. నిందితుడు నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. సీఐ ముత్యం రమేశ్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు సంఘటనా స్థలిని పరిశీలించారు. బంధువులు, కుటుంబ సభ్యుల నుంచి వివరాలను సేకరించారు.




## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

- పదిమంది మావోల మృతి



**తొలి అక్షరం/ఖమ్మం, సెప్టెంబర్ 11:-** ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు- చేసుకున్నాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కేంద్ర కమిటీ- సభ్యుడు మనోజ్ అలియాస్ మోడెం బాలకృష్ణ సహా 10 మంది మావోయిస్టులు మిగతా2లో...



## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

అధికారులను అప్రమత్తం చేసిన సిఎం

సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ మిగతా2లో...

# నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు

హాజరుకానున్న మోడీ తదితరులు

మహా గవర్నర్‌గా రాజీనామా..

గుజరాత్ గవర్నర్‌కు అదనపు బాధ్యతలు

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:-** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ప్రమాణం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి భవన్‌లో ఆయన ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేస్తారు. బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. సీపీ రాధాకృష్ణన్ 15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో మిగతా2లో...



## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

కేసులో ముగిసిన విచారణ..తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11:-** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. ఆటోమేటిక్‌గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ మిగతా2లో...

## ఉత్తరాఖండ్‌కు ప్రధాని మోడీ రూ.1200 కోట్ల సాయం

**తొలి అక్షరం/డెహ్రాడూన్, సెప్టెంబర్ 11:-** ఉత్తరాఖండ్‌లో వరద బాధిత ప్రాంతాలకు విపత్తు సాయంగా రూ. 1200 కోట్లు ప్రధాని మోడీ గురువారం ప్రకటించారు. వైపరీత్యాల వల్ల మిగతా2లో...



## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులు

పర్యాక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు

శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్

రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు- భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు ఉండాలని మిగతా2లో...

## ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారాలు

- పునరుద్ఘాటించిన కాంగ్రెస్ నేత రాహుల్



**తొలి అక్షరం/లక్నో, సెప్టెంబర్ 11:-** ఓట్ చోరీ గురించి త్వరలో 'అణుబాంబు లాంటి ఆధారాలు' వెల్లడిస్తానని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. బిజెపి ఓట్ చోరీకి పాల్పడుతుందని పునరుద్ఘాటించారు. ఓట్ చోరీకి సంబంధించి ఇప్పటికే కొన్ని సాక్ష్యాధారాలను వెల్లడించానని, భవిష్యత్తులో ' హైడ్రోజన్ బాంబ్ వంటి మిగతా2లో...

## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

- జాబ్ క్యాలెండర్ ప్రకటించినా నియామకాలు నిల్
- మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. అమీర్ పేట్‌లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్-1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశా రు. గ్రూప్-1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు- బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు- దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్‌రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ-లను నడుపుతూ భావితరాలను మిగతా2లో...




## గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు

కోట్ల గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి

## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మిగతా2లో...

- రేవంత్‌ను సర్కార్‌ను యువత క్షమించదు

ట్వీట్ చేసిన కెటిఆర్

## 42% రిజర్వేషన్లకు లైన్‌క్లియర్



## ఛత్తీస్‌ఘడ్‌లో మరోమారు భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మృతి చెందారు. మృతుల్లో ఒడిశా రాష్ట్ర కమిటీ- సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు కూడా ఉన్నారు. సంఘటన స్థలి నుంచి మృతదేహాలతోపాటు- పెద్ద ఎత్తున ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గరియాబాద్ ఈ30, ఎస్‌టీ-ఎఫ్, కోబ్రా జవాన్లు ఆపరేషన్‌లో పాల్గొన్నారు. గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రఖేచా ఎన్‌కౌంటర్‌ని పర్యవేక్షిస్తున్నారు.

## నేడు రాధాకృష్ణన్ ప్రమాణం చేసే ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చురుగ్గా పూర్తి చేశారు. ప్రాని మోడీ, హోంమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితర కేంద్ర మంత్రులు, విపక్ష నేతలు, ఇతర విఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశాక జరిగిన ఎన్నికల్లో రాధాకృష్ణన్ విజయం సాధించారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు- పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేసారు. మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి సి.పి.రాధాకృష్ణన్ వైదొలిగారు. ఈమేరకు రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఇటీవల నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో.. గవర్నర్ పదవికి ఆయన రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇకపోతే తాను రాజీపడని జాతీయవాదినని నూతన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సి.పి.రాధాకృష్ణన్ చెప్పారు. బుధవారం ముంబయిలోని రాజ్‌భవన్‌లో సత్కారం అందుకున్నారు. గవర్నర్‌గా ఇక్కడ కొనసాగిన 13 నెలలు.. ప్రజాజీవితంలో తనకెంతో సంతోషకరమైన సమయమని, ఆ మధుర స్మృతులను దిల్లీకి తీసుకువెళ్తున్నానని ఆయన చెప్పారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ స్ఫూర్తిదాయక గాథల్ని మా తల్లి చెబుతుండేది. విదేశీ దురాక్రమణదారులపై శివాజీ పోరాడినట్లే దేశంలో అణచివేతపై అంబేడ్కర్ పోరు సాగించారు. అలాంటి దార్శనికుల వల్లనే ప్రజాస్వామ్య దేశంగా భారత్ మనుగడ సాగిస్తోంది. ఇదిలావుంటే ఇండియా కూటమి తరపున పోటీచేసి ఓడిపోయిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించారు.

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

(మొదటి పేజీ తరువాయి)

గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి -టైమ్ లైన్‌లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ- ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

## ఉత్తరాఖండ్‌కు ప్రధాని మోడీ రూ.1200 కోట్ల సాయం

(మొదటి పేజీ తరువాయి)

మృతులైన వారి కుటుంబాలకు రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50 వేలు వంతున ప్రకటించారు. అనాథలైన పిల్లలకు పిఎం కేర్స్ పథకం కింద సాయం చేస్తామన్నారు. బాధిత కుటుంబాలను కలుసుకుని పరామర్శించారు. విపత్తులో క్షేత్రస్థాయిలో బాధితులకు సహాయం అందించిన ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సిబ్బందిని, వాలంటీర్లను అభినందించారు. బాధితుల పునరావాసానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. జాలీ గ్రాంట్ విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం పలికిన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కష్టసమయంలో బాధితులను పరామర్శించడానికి వచ్చిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రూప్-1 అవకతవకలపై నిగ్గు తేల్చాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ సర్కార్ అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకలకు కారణమయిందని చెప్పారు. హైకోర్టు ఆదేశించినట్లు- పరీక్షను మళ్లీ నిర్వహించాలని, అవకతవకలపై జ్యుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. 'సర్కారు కొలువుకోసం ఏళ్ల తరబడి కష్టపడి తమ విలువైన సమయాన్నీ, అమ్మా, నాన్నల కష్టార్జితాన్నీ ధారపోసిపోటీ- పరీక్షలు రాసే తెలంగాణ యువత నమ్మకాన్ని వమ్ముజేసింది ఈ కాంగ్రెస్ సర్కార్. అసమర్థత, కాసుల కక్కుర్తి కలగలిసి అనేక అవకతవకల కు కారణమయ్యింది. అంగట్లో కొలువులు అమ్ముకొని నిరుద్యోగుల గొంతుకోసింది. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో ఫెయిల్ అయిన ఈ ప్రభుత్వాన్ని యువత ఎన్నటికీ క్షమించదు. హైకోర్టు ఆదేశించినట్టు- గ్రూప్-1 పరీక్ష మళ్లీ తాజాగా నిర్వహించాలి. అవకతవకలపై జుడీషియల్ కమిషన్ వేసి ఉద్యోగాల దొంగలెవరో తేల్చాలి. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలిస్తామని కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానంపై ప్రత్యేక అసెంబ్లీ సెషన్ ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేస్తున్నానంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## 42% రిజర్వేషన్లకు లైన్‌క్లియర్




**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** తెలంగాణలో బిసిలకు 42% రిజర్వేషన్లకు లైన్‌క్లియర్ అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. గెజిట్ నోటిఫికేషన్ విడుదలకు గవర్నర్ అనుమతి ఇచ్చారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. 42శాతం రిజర్వేషన్‌ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదం చేసుకొని, గవర్నర్ ఆమోదానికి పంపించిన విషయం తెలిసిందే. జనాభా ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం విధితమే. బిసిల రిజర్వేషన్‌లను ఖరారు చేసేందుకు గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచ్ ఎన్నికలకు, ఎంపిటిసి ఎన్నికలకు మండలం యూనిట్ గా, ఎంపిపి, జడ్పీటిసి ఎన్నికలకు జిల్లా యూనిట్ గా, జడ్పీ చైర్మన్లకు రాష్ట్రం యూనిట్ గా పరిగణించనున్నారు.

## ఓట్ చోరీపై అణుబంబులాంటి ఆధారాలు

(మొదటి పేజీ తరువాయి)

ఆధారాలు బయటపెడతానని అన్నారు. తన నియోజకవర్గం రారుబరేలీలో రెండు రోజుల పర్యటన కోసం రాహుల్‌గాంధీ ఉత్తరప్రదేశ్ చేరుకున్న సంగతి తెలిసిందే. గురువారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ- (దిషా) సమావేశానికి అధ్యక్షత వహించారు. కలెక్టరేట్‌లోని బచత్ భవన్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) గురించి మాట్లాడారు. మహారాష్ట్ర, కర్ణాటక మరియు హర్యానాలో ఎన్నికలు దోచుకోబడ్డాయి. అధికారికంగా మరియు వ్రాతపూర్వకంగా నమోదు చేయబడిన సాక్ష్యాలను సమర్పించానని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంచలన, ఎక్స్ప్లోజివ్ ప్రూఫ్ వెల్లడించనున్నామని అన్నారు. ఓట్ చోర్, గద్దిచోర్ అనే నినాదం దేశవ్యాప్తంగా వినిపిస్తోందని అన్నారు. రాష్ట్రాల్లో ఓట్లు- దొంగిలించబడి ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయన్నది వాస్తవమని, వాటికి మీకు రుజువు ఇస్తామని హామీ ఇస్తున్నామని అన్నారు. హైడ్రోజన్ బాంబు పేలినపుడు, మొత్తం తుడిచిపెట్టు-కుపోతుందని, ఇప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని బిజెపి నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.

## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)

దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు- కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ-ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు-, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు- ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు- అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ- నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు- చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు- చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్‌తో పాటు- రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు- వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ- అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

**విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు**

**కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి**

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయారంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు- గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు- తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు- ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు- రికార్డులు తయారుచేశారని.. కోట్లు- కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు- చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు- పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు- ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్‌బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు-, నకిలీ చెక్ బుక్‌లు, పాస్‌బుక్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

నగరంతో పాటు- రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తు.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు- కాజ్‌వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాల్లోకి భారీగా వరద నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. హయత్‌నగర్‌లో అత్యధికంగా 9 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ దేశానికి ఆదర్శం:మంత్రి పొంగులేటి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలబడుతుందని రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాలు, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసంలో ఈనెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తదితరులతో కలిసి సమీక్షించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. అందుకే స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను బీసీల కోసం కృషి చేస్తుంటే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అడ్డుకుంటోందని సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. కామారెడ్డి వేదికగా ఇచ్చిన బీసీ కులగణన హామీని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో సాధించామని అన్నారు. ఈనెల 15న కామారెడ్డిలో నిర్వహించే బహిరంగ సభ చాలా ప్రతిష్టాత్మకమైందని ఈ సభను విజయవంతంగా నిర్వహించడానికి అవసరమైన కార్యాచరణను ఈ సమావేశంలో చర్చించారు.

## మహిళలకు నాణ్యమైన బతుకమ్మ చీరలు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్11:** మహిళలకు ప్రభుత్వం బతుకమ్మ, దసరా కానుక ఇవ్వనుంది. ఒక్కో మహిళకు రెండు చీరల చొప్పున ఇవ్వనున్నారు. ఈ కానుకకు సంబంధించి సమాఖ్య సంఘాల మహిళల జాబితాను సెర్ప్, మెప్మా రూపొందించాయి. ముందుగా తొలి విడతకు సంబంధించిన చీరలు ఒకటి రెండ్రోజుల్లో రానున్నాయి. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డుల్లో పేరున్న మహిళలకు బతుకమ్మ చీరలు అందించింది. అయితే కొందరికి అందకున్నా.. చాలా మంది ఈ చీరలు తీసుకున్నారు. అయితే తీసుకున్న వారు సైతం ఈ చీరలు నాసిరకంగా ఉన్నాయని ఉపయోగించలేదు. రైతులయితే వీటిని జొన్న, మొక్కజొన్న వంటి చేన్ల వద్దకు పక్షులు రాకుండా ఉంచడానికి ఉపయోగించారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. వీటిని షోలాపూర్ లో కిలోచొప్పున కొనుగోలు చేశారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. బతుకమ్మ, దసరా కానుకగా మంచి నాణ్యమైన చీరలు మహిళలకు కానుకగా ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో ఈ యేడు సంఘాలకుచీరలు ఇచ్చేందుకు సిద్ధం చేస్తున్నారు.

## యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం


(మొదటి పేజీ తరువాయి)

అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు- ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్‌కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు- లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్‌రావు కోరారు.

## ఉన్నత హోదా..! సామాన్య సేవ..!!:

# మానుకోట జిల్లా ఎస్పీ






**తొలి అక్షరం/నరసింహులపేట సెప్టెంబర్ 11:** ఒక చిన్న అగ్గిపుల్ల ఓ పెద్ద అడవిని కాల్చేయగలదు. గడిచిన ఇరవై రోజులుగా యూరియా కొరతతో రగిలిన రైతన్నల అసంతృప్తి సరిగ్గా అలాంటిదే.వారి కడుపుల మంట ఏ క్షణమైనా భగ్గుమనేటట్టు ఉన్న ఆ సున్నితమైన సమయంలో, వందలాది మంది రైతులు పోటెత్తినా... ఇన్ని పంపిణీ కేంద్రాలలో ఒక్కటంటే ఒక్క చోట కూడా చిన్న అల్లరి జరగలేదంటే, తోపులాట అనే మాటే వినపడలేదంటే, దాని వెనుక ఉన్నది ఖాకీల అకుంఠిత దీక్ష, సహనం. ఆ అగ్నిపరీక్షలో విజయం సాధించారు మన పోలీసులు...కానీ ఆ గెలుపు వెనుక వున్నది.. బిఅలుపెరగని ఒక నాయకుడు.ఆయనే మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామనాధ్ కేకన్ ఒక జిల్లాను శాసించగల హోదా, వందలాది సిబ్బందిని నడిపించే అధికారం ఆయనది. కానీ ఆయన ఎంచుకున్నది ఏసీ గదులను కాదు, అన్నదాతల మధ్య దుమ్ముధూళిని.ఆయన కేవలం ఆదేశాలిచ్చి చేతులు దులుపుకోలేదు. రాత్రనక, పగలనక, తెల్లవారుజామున 3 గంటలైనా, 4 గంటలైనా.., మనందరం నిద్రలో ఉన్నప్పుడు ఆయన యూరియా పంపిణీ కేంద్రాల వద్ద విధి నిర్వహణలో ఉండేవారు. తన హోదాను, భుజాలపై ఉన్న నక్షత్రాలను పక్కనపెట్టి, ఓ సాదాసీదా పోలీస్

## బాలవికాస ఆధ్వర్యంలో మహిళా వికాస సంఘం వార్షిక మహాసభ





**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 11:** బాలవికాస ఆధ్వర్యంలో దంతాలపల్లి మహిళా వికాస సంఘం వార్షిక మహాసభ దంతాలపల్లి మండలంలోని దంతాలపల్లి గ్రామంలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి నరసింహులపేట దంతాలపల్లి మండలాలలోని వివిధ గ్రామాల గ్రూప్ లీడర్లు నాలుగు వందల యాభై మంది వార్షిక మహాసభకు హాజరైనారు కార్యక్రమంలో బాలవికాస సీనియర్ మేనేజర్ మల్లి రెడ్డి లతా ప్రతాప్ రెడ్డి అధ్యక్షత వహించారు. బాలవికాస కోఆర్డినేటర్లు జ్యోతి కిరణ్ కుమారి వుడా అమూల్య లతా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ లీడర్లకు నాయకత్వ లక్షణాలు గురించి తల బలము గుణ బలము సంఘ బలం అర్ద బాలల గురించి వివరించారు ఆరోగ్య విషయాలు నాయకత్వ లక్షణాలు పిల్లల పెంపకం గురించి తెలియజేశారు. వివిధ గ్రామాల లీడర్లు కార్యక్రమాల గురించి షేర్ చేయడం జరిగింది. కార్యక్రమంలో విలేజ్ లీడర్స్ అంకం వెంకటరత్నం నాగలక్ష్మి చాంద్బీ నాగలక్ష్మి అరుణ గంగమ్మ పద్మ సావిత్ర అలివేల ఎల్లు ఉమా మాజీ సర్పంచులు నాగిరెడ్డి శైలజ శారద సెంటర్ మేనేజర్ కందునూరు సుకన్య మార్గం శోభారాణి గుగ్గిళ్ళ స్వర్ణలత చిలకమారి యాకలక్ష్మి విలేజ్ లీడర్స్ లీడర్లు హాజరైనారు.

## మృతురాలు భూషిపాక వెంకమ్మ కుటుంబానికి బియ్యం అందచేసిన బీర్ల ఫౌండేషన్ చైర్పరసన్ బీర్ల అనిత ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదుబావిగూడం గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంగా భూషిపాక వెంకమ్మ మరణించడం జరిగింది.వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్పరసన్ బీర్ల అనిత ఐలయ్య నిరుపేద కుటుంబానికి 50కిలోల బియ్యం ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోదుబావి గూడెం కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు భూషిపాక ఉప్పలయ్య,మండల నాయకులు వట్టేపు శ్రీనివాస్, గ్రామ నాయకులు నాతి కృష్ణ,బత్తిని చంద్రయ్య,కవిడే మల్లేష్, భూషిగంపల లక్ష్మయ్య,బబ్బురి కిష్టయ్య,వంగల రాములు, భూషిగంపల నాగమల్లయ్య,కవిడే నర్సింహా,కట్టెకోల ముత్యాలు, యూత్ నాయకులు బత్తిని నవీన్,భూషిగంపల సంజీవ, చెన్నూరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇరు కుటుంబాలను పరామర్శించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఇటీవల చనిపోయిన కోటగిరి నర్సమ్మ మరియు కాన్రాజు ఆగయ్య వారి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి.వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సమ్మ వారి మనుమలు కుటుంబ సభ్యులు కోటగిరి రాజు,కోటగిరి శ్రావణ్, ఆగయ్య కుమారులు కాన్రాజు బాలరాజ్, కాన్రాజు శీను, కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి,ఆలేరు వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య,ఆలేరు కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గ్యాదపాక దీప, ముద్దేపాక గణేష్,కొల్లూరు రజక సంఘం నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,అచ్చిని బిక్షపతి,గాజుల కర్ణాకర్, కాన్రాజ్ సురేష్,కాన్రాజు నరేష్,గ్రామ ప్రజలు కొంతం స్వామి గౌడ్, కోటగిరి నరసయ్య,కట్కూరి పెంటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## రైతు వేదికలను పరిశీలించిన రైతులను వివరాలను అడుగుతున్న జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్



**తొలి అక్షరం/నర్సింహులపేట సెప్టెంబర్ 11:** మండల కేంద్రంతో పాటు.పెద్ద నాగారం గ్రామంలోని యూరియా సరఫరా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్.నరసింహులపేట మండల కేంద్రంతో పాటు పెదనాగరం ఏరైతువేదికలను జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పరిశీలించారు .ఈ సందర్భంగా కూపన్లు జారీ చేస్తున్న అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడుతూ త్వరలో అధిక సంఖ్యలో యూరియా బస్తాలు రానున్నాయని రైతులు అధైర్య పడద్దని తెలిపారు. క్యూలైన్లో నిలబడ్డ ప్రతి రైతుకు కూపన్లు జారీ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎలాంటి హింసాత్మక చర్యలు జరగకుండా పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని చెప్పారుమహబూబాబాద్ జిల్లాలో ఎరువుల పంపిణీ ప్రక్రియలో పోలీసుల కీలక సహకారం లభించింది. రైతులు ఊపిరి పీల్చుకునేలా, యూరియా బస్తాలను సమర్థవంతంగా మరియు భద్రంగా పంపిణీ చేయడానికి జిల్లా పోలీసులు ముందడుగు వేశారు. వివిధ రైతు సమితులు మరియు సభ్యులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పారదర్శకంగా యూరియా ఎరువులు అందజేయబడ్డాయి. ఈ సందర్భంగా రైతులు తమ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, పోలీసుల సహకారం వల్ల తాము నిశ్చింతగా ఎరువులు అందుకున్నామని తెలిపారు.మహబూబాబాద్ పోలీసు విభాగం, రైతుల సమస్యలను అర్థం చేసుకుని సమయానుకూల చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయి భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు తొర్రూర్ సిఐ గణేష్ స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## డబుల్ రోడ్డు పనులను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

### మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి నేతృత్వంలో పరిశీలన



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ నుండి హై స్కూల్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గురువారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రోడ్డు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ "గత ప్రభుత్వ కాలంలో ఈ రోడ్డు పనులు ప్రారంభం అవుతున్నాయాని నాటకం ఆడుతూ పత్రికల్లో పీఆర్ స్టంట్లు పాలాభిషేకాలు చేశారు.అయితే వాస్తవానికి ఒక్క తట్ట మట్టిని కూడా వేయలేదు.ఈ రోడ్డు అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులు, స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.అయితే ఇప్పుడు మా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఒక్క సంవత్సరం లోపలే తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య చొరవతో నిధులు మంజూరు చేయించి డబుల్ రోడ్డు పనులు ప్రారంభించగలిగం. ఇది మా ప్రభుత్వ సంకల్ప బలానికి నిదర్శనం"అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దు వెంకన్న, రంగ స్వామి, దొంతరబోయిన భాస్కర్, ఉగ్గె నరేష్,మొలుగు ఉపేందర్, లోడి మల్లికార్జున్,చిత్తర్ల అనిల్, తవిటి రాజు,తొండల అనిల్, గడ్డం హరీష్,రాచమల్ల ప్రసాద్,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథం నియామకం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన బైరి విశ్వనాథం గౌడ్ ను సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ సర్వాయి పాపన్న మోకు దెబ్బ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు జక్కె వీరస్వామి గౌడ్ విశ్వనాథంని నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బైరి విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన వ్యవస్థాపకులు జక్కె వీరస్వామి గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ కులస్తుల అభ్యున్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి హక్కులను సాధించుకుంటామన్నారు. వ్యవస్థాపకుల ఆదేశాల మేరకు సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని బైరి చెప్పారు.

## మృతురాలి కుటుంబానికి కేహెచ్ఆర్ ఫౌండేషన్ నుంచి ఆర్థిక సహాయం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మొదుగుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి శంకర్ రెడ్డి, క్రిష్ణారెడ్డిల తల్లి మామిడి నీలమ్మ అనారోగ్య కారణంగా మరణించారు.వారి కుటుంబాన్ని మొదుగుంట బీఆరెస్ గ్రామ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచారు. అదేవిధంగా కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహాయంతో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సోలిపురం తిరుమల్ రెడ్డి, మండల సెక్రెటరీ జనరల్ మామిడి శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు మల్లెపూల ఉపేందర్, మండల నాయకులు సోలిపురం ఎల్లారెడ్డి,పాల సంఘం చైర్మన్ మామిడి రామిరెడ్డి,మామిడి సాంబా రెడ్డి,మామిడి అంజిరెడ్డి, మామిడి ముత్యంరెడ్డి,సోలిపురం వెంకటరెడ్డి,సోలిపురం దేవేందర్ రెడ్డి,ఏనుగు అంజిరెడ్డి,మామిడి చెన్నారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరిపై దృష్టి-టీబీ రహిత తెలంగాణకై కృషి" చేయాలి

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత!



**తొలి అక్షరం/నరసింహుల పేట సెప్టెంబర్ 11:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దంతాలపల్లిఆధ్వర్యంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ జయపురములో ( ITBMBA –ఐటిబి ఎంబీఏ) ఇంటెన్సీ ఫైడ్ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం అనుమానిత క్షయ వ్యాధి రోగులను గుర్తించి 14 మందిని జిజిహెచ్ మహబూబాబాద్ హాస్పటల్ కు ఎక్రే పరీక్ష కొరకు 102 వెహికల్ లో పంపడం జరిగినది పరీక్ష వెంటనే వ్యాధి నిర్ధారణ జరిగిన పేషెంట్కి మందులను ఉచితంగా ఇవ్వడం జరుగుతు ందని క్షయవ్యాధి నోడల్ సూపర్వైజర్ చలపతిరావు తెలియజేయడం జరిగినది. సిహెచ్ఓ సంజీవరావు ఎంఎల్ హెచ్పి వెంకటేశ్వర్లు.సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ సందీప్ సిస్టర్ విజయ ఆశాలు శ్రీలత విజయ గణిత స్వరూప పాల్గొనడం జరిగినది

## కప్పల సువర్ణ మృతదేహానికి నివాళు లర్పించిన బిజెపి మండల శాఖ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజున భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కూరేళ్ల గ్రామంలోని బిజెపి నాయకులు కప్పల బాలరాజు సతీమణి సువర్ణ అనారోగ్యంతో పరమపదించినారు.వారికి మండల శాఖ తరపున నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండారు సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, ఓబిసి మోర్చా మండల పార్టీ అధ్యక్షులు సూదగాని శ్రీహర గౌడ్, భూత్ అధ్యక్షులు బోయిన్ మచ్చగిరి,బిజెపి నాయకులు బూరుగు నరసింహ,బూరుగు శంకరయ్య,సూదగాని నరసయ్య, సూదగాని సందీప్, కాంతుల సంతోష్,వేల్పుల శ్రీశైలం, బూరుగు వెంకటేష్, నిమ్మల అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితుడికి ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో బోయిని నాగరాజు తండ్రి సత్తయ్య గతకొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది.చాలా గాయాలు అయ్యాయి.అతనితో 1997-1998 పదవ తరగతి చదివిన బ్యాచ్ స్నేహితులు హాస్పిటల్ దగ్గరికి వెళ్లి అతన్ని పరామర్శించి వారికి 30 వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. స్నేహితులు ఎరుకల స్వామి గౌడ్, బెజ్జంకి శ్రీనివాస చారి,తునికి నాగరాజు,గుంజ దుర్గయ్య, సతీష్ ఉన్నారు.

## వలిగొండ పట్టణంలోని తప్పని తిప్పలు..

**తొలి అక్షరం/యాదాద్రి, వలిగొండ, సెప్టెంబర్, 11:** వలిగొండ మండల కేంద్రం లోని వివిధ వార్డులలో ఉన్న నీటి సమస్య గురించి ఈరోజు బిజెపి మండల శాఖఆధ్వర్యంలో ఎంపీడీవో గారిని కలిసి సమస్య పై చర్చించడం జరిగింది. ఎంపీడీవో గారు సానుకూలంగా స్పందించి తక్షణమే ఈ సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ మరియు బిజెపి నాయకులు, బచ్చ శ్రీనివాస్ గుప్తా, గంగ దారి దయాకర్, మందుల నాగరాజు, దోగిపర్తి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# టీ రేపాక బిక్కేరు వాగులోని చెక్ డ్యామ్కి రంధ్రం

**-వర్షం నీటితో నిండు కుండలా ఉండే చెక్ డ్యామ్‌కి రంధ్రం పడటం వల్ల నీరులేకుండా ఎండిపోయింది**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం టి.రేపాక బిక్కేరు వాగులో నిర్మించిన చెక్ డ్యామ్ కు రంధ్రం పడి నిండు కుండల ఉన్న చెక్ డ్యాం పూర్తిగా ఎండి పోయినది.వర్షపు నీరు వృధాగా వెళ్ళి పోతున్నది.గతంలో కూడా ఇలాగే జరిగింది.అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ మళ్లీ అదే స్థితికి చేరింది.అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేయించ గలరని రైతులు వేడుకుంటున్నారు.తాము వేసిన పంటలు ఎండిపోతున్నాయి అని ఆందోళన చెందుతున్నారు.అధికారులు స్పందించి త్వరగా చెక్ డ్యామ్ రంధ్రాన్నీ పూడ్చాలని విజ్ఞప్తి చేస్తున్న రైతులు.

# నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా గురువారం రోజున ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాలలో సిసి రోడ్లు, అంగన్వాడీ బిల్డింగ్లకు,ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెసు పార్టీ నాయకులు, అధికారులు పాల్గొనడం జరిగింది.

# అనంతారం గ్రామంలో పిడుగు పడి పాడిగేదె మృతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం గ్రామంలో బిట్ల సంజీవ అనే రైతు పాడిగేదె పిడుగు పడి మృతి చెందింది.రైతును ఆదుకోవాలని కోరుతున్న గ్రామస్తులు.

# మాజీ సర్పంచ్ నోముల మారయ్య మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందినమాజీ సర్పంచ్ నోముల మారయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారుకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ మాజీ ఉపసర్పంచ్ చల్ల సత్య ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డి ఆవుల పర్వతాలు సామాజిక కార్యకర్తల యాదగిరి బాలరాజు యాదయ్య అశోక్ పాల్గొన్నారు



# ఒక్కసారి వరి వేస్తే ఆరు సార్లు కోత

**17 దేశాలతో పాటు తమిళనాడు, ఒడిశాలో ప్రయోగాత్మక సాగుకు శ్రీకారం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:** ఒక్కసారి నాట్లేసి మూడేళ్లలో వరుసగా ఆరు సార్లు పంట కోసుకునే రోజులు రానున్నాయి. ఇలాంటి వరిని 'పెరెన్నియల్ రైస్'(పీఆర్) అంటున్నారు. ఈ విలక్షణ వరి వంగడాలను రూపొందించుకున్న చైనా ఏడేళ్లుగా సాగు చేస్తోంది. ఉత్పత్తి ఖర్చులు 40% మేరకు తగ్గుతాయి. నికరలాభం పెరుగుతుంది. పనిలో పనిగా భూసారం, జీవవైవిధ్యం కూడా పెరుగుతుంది. చైనా తదితర దేశాల్లో ఏటేటా పీఆర్ వరి సాగు విస్తరిస్తోంది. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) కూడా దీనిపై తాజాగా దృష్టి సారించింది. 'ఫార్మింగ్ సిస్టం' జర్నల్ తాజా సంచికలో భారతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఐఆర్ఆర్) శాస్త్రవేత్త డాక్టర్ విజయకుమార్ షణ్ముగం రాసిన అధ్యయన పత్రం ఆధారంగా ప్రత్యేక కథనం: ఖర్చులు పెరిగిపోవటం, ఆదాయం తగ్గిపోవటం, నీటి అవసరాలు పెరగటం, భూసారం క్షీణించటం, హరితగృహ వాయువులతో పర్యావరణానికి తీరని హాని జరగటం. ఇవీ ప్రస్తుతం మన దేశంలో వరి వ్యవసాయాన్ని వేధిస్తున్న సవాళ్లు. దాదాపు ఈ సమస్యలన్నిటికీ ఏకకాలంలో చెక్ పెట్టే అద్భుతమైన 'పెరెన్నియల్ రైస్' వంగడాలను చైనా శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ వరి వంగడాలను చైనాలో రైతులు ఏడేళ్లుగా సాగు చేస్తున్నారు. సాధారణంగా వరి పంటను ఒక్కసారి నాటితే ఒక్కసారే పంట చేతికి వస్తుంది. తర్వాత సీజన్‌లో మళ్లీ దున్ని, దమ్ము చేసి, నాట్లు వేసుకుంటున్నాం. ఈ వంగడం ఒక్కసారి నాటితే చాలు. మొత్తంగా చూస్తే పీఆర్ వరుసగా(మూడు సంవత్సరాలు) 6 సీజన్లలో తిరిగి పెరిగే వరి పంటను కోసుకోవచ్చు. పటిష్టంగా ఉండే కుదుళ్ల పంట కోసిన తర్వాత మళ్లీ చిగురించి, పిలకలన్నీ మొదటి పంటలాగే ఏపుగా పెరగటం పీఆర్23 వంగడం ప్రత్యేకత.

# కొండ సోమయ్య చిత్ర పటానికి నివాళు లర్పించిన డాక్టర్ కొప్పుల శ్రీకర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన రైతుబంధు సమతి మాజీ మండల అధ్యక్షులు కొండ సోమల్లు తండ్రి కొండ సోమయ్య ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది.డాక్టర్ కొప్పుల శ్రీకర్ రెడ్డి ఐఎఫ్ఎస్(కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా,శాన్ ఫ్రాన్సిస్కో, కాలిఫోర్నియ )ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొప్పుల విద్యాసాగర్ రెడ్డి,లంకల వేణు,దండెబోయిన ఎంకన్న,బోడిగే శ్రీను,అంబటి అజయ్ కుమార్,కస్తూరి వీరస్వామి,లోడింగ్ రామకృష్ణ, తొంట తురతయ్య,గదగని శీను, ఎర్రబెల్లి కిరణ్, ఎర్రబెల్లి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి. కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మండల ఆర్ఎంపి సంఘ నాయకులు



**పెద్దవంగర సెప్టెంబర్ 11 తొలి అక్షరం:** మండలం లోని పెద్దవంగర గ్రామ పంచాయతీ పరిధిలో ప్రథమ చికిత్స చేసుకుంటా వారి కుటుంబాన్ని పోషిచుకుంటున్న దుర్సొజ్ రాజకుమార్ తల్లి గత కొంత కాలముగా అనారోగ్యంతోబాధతో ఉన్న దుర్సొజ్ స్వరూప అకాల మరణం చెందారు స్వరూప చిత్ర పటానికి పూలమాల వేసి నివార్ల అర్పించిన మండలం ఆర్ ఎం పి. పి ఎం పి.సంఘ నాయకులు అధ్యక్షులు గుల్లపెల్లి సదానందం. సంఘ సభ్యులు మాట్లాడుతూ దుర్సొజు స్వరూప మరణానికి కుటుంబానికి తీరని లోటు అన్నారు వారి ఆత్మ శాంతి కావాలని కోరుకున్నారు అయొక్క కుటుంబానికి సంఘ నాయకులు ఆర్థిక సహాయం గా 50 కేజీ ల బియ్యం అందచేశారు ఈ కార్యక్రమం లొ గౌరవ అధ్యక్షులు తలారి సోమయ్య. గౌరవ సలహా దారులు పొడిశెట్టి సైదులు. కోశాధికారి. గుడ్లు రమేష్. గౌరవ సభ్యులు కనుకుంట్ల సంపత్. ఎర్పుల రవీందర్. పోగు భాస్కర్. లకావత్ కృష్ణ. ధరవత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ అమోఘంగా ఉన్న క్రీడల్లో ఆడలేకపోతున్న యువ తెలంగాణం

**యమ్, రాజశేఖర్ నాలుగో జాతీయ పారా త్రోబాల్ ఛాంపియన్.**






**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఎం రాజశేఖర్ సన్నాఫ్ సూరయ్య -ఐలమ్మ చంద్రుగొండ గ్రామం నెక్కొండ మండలం వరంగల్ జిల్లా నాలుగవ జాతీయ పారా త్రో బాల్ చంపియన్షిప్ 2025లో తమిళనాడులో కోయంబత్తూర్ లో గత నెల ఆగస్టులో నిర్వహించడం జరిగింది. ఈ గేమ్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి బెస్ట్ ప్లేయర్ గా నిలవడం జరిగింది. తద్వారా డిసెంబర్ నెలలో నిర్వహించే మొదటి సౌత్ ఏషియన్ పారా త్రో బాల్ ఛాంపియన్షిప్ శ్రీలంకకు సెలెక్ట్ అవడం జరిగింది.కానీ శ్రీలంకకు వెళ్లడానికి ఆర్థికంగా ఎవరైనా దాతలు సాయం చేయడానికి ముందుకు వస్తేనే జరుగుతుంది.తెలంగాణ ప్రజా ప్రభుత్వం అద్భుతమైనటువంటి క్రీడాకారులను ముందుకు తీసుకు వెళ్లే విధంగా సహాయం చేయగలరని మనవి చేసుకుంటున్నా ఎం.రాజశేఖర్ వరంగల్ జిల్లా, నెక్కొండ మండలం , గ్రామం చంద్రుగొండ. ఫోన్ పే /గూగుల్ పే 9652178012 దాదాపుగా ఖర్చు 1,9000 తెలంగాణ క్రీడా స్ఫూర్తిని ముందుకు తీసుకుపోయే విధంగా తెలంగాణ ప్రభుత్వం గానీ మనసున్న పెద్ద దాతలు గాని సాయం చేయవలసిందిగా పత్రిక ముఖంగా సాయం చేయాలని కోరడం జరిగింది.

# సెప్టెంబరు 13న జాతీయ లోక్ అదాలత్

- **నిర్వహణ ఏర్పాట్లు, సమన్వయం చేసుకోవాలి**
- **సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.రత్న కుమారి మట్లాడడం జరిగింది**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో,సెప్టెంబర్ 11:** సెప్టెంబరు 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకునేలా, పరిష్కార మార్గం చూపాలని రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్న కుమారి పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిరహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు.లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట, వలిగొండ ఎస్ఐలు నాగరాజు, యుగేందర్ గౌడ్, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం

- **నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం గురువారం రోజున ఎంపిడిఓ కార్యాలయంలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు మరియు స్పెషల్ ఆఫీసర్స్, గ్రామ పాలన అధికారులు,వార్డు ఆఫీసర్స్, ఎలక్ట్రిసిటీ,ఆర్ డబ్ల్యు ఎస్,ఇతర అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.గ్రామాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దసర,దీపావళి పండుగలు వస్తున్న సందర్భంగా గ్రామాలలో స్ట్రీట్ లైట్స్,కరెంట్, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలియజేసారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ,ఎంపీఓ,మున్సిపల్ కమీషనర్,ఎమ్మార్వో పాల్గొన్నారు.

# ఆక్రమణదారుపై చర్యలు తీసుకోవాలి

- **ప్రభుత్వ భూమిని అధికారులు కాపాడాలి**
- **సర్వేయర్ వేసిన హద్దుల తొలగింపుపై ఆగ్రహం**



**పెద్దవంగర సెప్టెంబర్ 11తొలి అక్షరం:** మండలం లోని పెద్దవంగర గ్రామం లొ నిరుపేదలకు ఇండ్ల స్థలాల కోసం గతంలో ప్రభుత్వం కేటాయించిన భూమిని ఆక్రమించిన వ్యక్తిపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ.. తహశీల్దార్ వీరగంటి మహేందర్ కు గురువారం స్థానికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు చిలుక సోమయ్య, సుంకరి ఏసయ్య మాట్లాడుతూ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 50/1 లో 6.14 ఎకరాల భూమి, సర్వే నెంబర్ 50/2 లో 2.30 ఎకరాల భూమిని పేదల ఇంటి స్థలాల కోసం కేటాయించింది. సదరు భూమికి సరిహద్దు పట్టాదారుడైనా ఓ వ్యక్తి ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్నాడు. అంతేకాకుండా అందులో ప్రహరీ గోడ నిర్మాణానికీ యత్నిస్తున్నాడు. దీనిపై స్థానికులు నిలదీయగా 6 ఫిబ్రవరి 2025 నాడు సదరు వ్యక్తి రెవిన్యూ అధికారులతో సర్వే చేయించాడు. ఆ భూమి సంబంధించి రెవిన్యూ అధికారులు, గ్రామ పెద్దలు సమక్షంలో అదేరోజు సరిహద్దులు కూడా వేశారు. ఆయన ఈనెల 8న మళ్ళీ ట్రాక్టర్ తో గతంలో సర్వేయర్ వేసిన సరిహద్దులను తొలగించి, భూమి చదును చేయించాడు. దీన్ని గమనించిన స్థానికులు అడిగినందుకు తమపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది కాలంగా తమను దుర్భాషలాడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల క్రితం నిరుపేదలకు కేటాయించిన ప్రభుత్వ భూమిని కాపాడాలని, ఆయన నుండి తమకు ప్రాణహాని ఉందని ఆరోపించారు. రెవిన్యూ అధికారులు స్పందించి, ప్రభుత్వ భూమికి వెంటనే శాశ్వత సరిహద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిలుక వెంకన్న, చెరుకు సాలయ్య, జలగం నాగరాజు, చెరుకు వెంకన్న, రాంపాక ముత్తయ్య, చిలుక మధురమ్మ, సుంకరి జ్యోతి, శ్రీలత, యాకమ్మ, వినోద, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి వ్యవసాయ మంత్రిని కలిసిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి





**తొలిఅక్షరం/నెక్కొండ సెప్టెంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, సారద్యంలోనెక్కొండ మార్కెట్ అభివృద్ధి కొరకై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ని కలిసి మెమోరాండం అందచేసిన నర్సంపేట నియోజకవర్గ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, దీనికి వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించి, నెక్కొండ మార్కెట్ కి నిధుల మంజూరుకి హామీ ఇవ్వడం జరిగింది. అందుకుగాను శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించడం జరిగింది.

## నోముల మారయ్య మృతదేవానికి నివాళులర్పించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:** రామన్నపేట మండల మాజీ జెడ్పిటిసి నోముల పద్మ భర్త నోముల మారయ్య మాజీ సర్పంచ్ మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేవం వద్దకు వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ గొరిగే నరసింహ పున్న వెంకటేశం ఎండి అమీర్ జిల్లా నాయకులు ఎస్కే చాంద్ నాయకులు బత్తుల వెంకన్న కూనూరు ముత్తయ్య ఆవుల నరేందర్ జెట్టి శివప్రసాద్ ఆవుల శ్రీధర్ లవణము ఉపేందర్ చిప్పలపల్లి రవి రేమిడాల వెంకన్న గట్టు మల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

## నోముల మారన్న సేవలు మరువలేని: నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:**రామన్నపేట మండలం నిర్నంల గ్రామానికి చెందినమాజీ సర్పంచ్ రామన్నపేట మాజీ జెడ్పిటిసి నోముల మారయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్ననకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడు తూ మారన్న 1981 నుంచి 1995 వరకు రెండు పర్యాయాలు గ్రామానికి సర్పంచిగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించినాడు 2009 నుంచి 2014 వరకు రామన్నపేట జెడ్పిటిసి గా కొనసాగినారు రామన్నపేటలో తనదైన ముద్ర వేసుకున్న మంచి లీడర్ నీ కోల్పోవడం చాలా బాధని తెలిపినారు ఈ కార్యక్రమంలో రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డిబత్తల కృష్ణ గౌడ్ రచ్చ లక్ష్మణ్ జల్ల వెంకటేశం కక్కిరేణి విజయ్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ మాజీ ఉపసర్పంచ్ చల్ల సత్య ప్రకాష్కందిమల్ల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు కందిమల్ల గోపాల్ రెడ్డిఆవుల సత్యనారాయణ ఆవుల క్రాంతికుమార్నోముల ప్రవీణ్ఆవుల పర్వతాలు కొమ్ము శేఖర్ నోముల విష్ణు పాల్గొన్నారు

## 19న హైదరాబాద్‌లో జరిగే లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి


**లంబాడీలపై రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల వైఖరి స్పష్టం చేయాలి**

**లంబాడి JAC ఉమ్మడి జిల్లా నాయకులు నెహ్రూ నాయక్**



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 11:** తెలంగాణలో కోయ, గోండులకు చెందిన కొద్దిమంది స్వార్థ రాజకీయ నాయకులు తమ రాజకీయ లబ్దికోసం, స్వార్థం కోసం లంబాడీ జాతిపై దుష్ప్రచారం చేస్తూ విషం కక్కుతున్నారని లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి జిల్లా నాయకులు సమన్వయకర్త నెహ్రూ నాయక్ అగ్రహం వ్యక్తం చేశారు. . లంబాడీలు అసలు గిరిజనులే కాదంటూ గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని రగలిస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడీలను తొలగించాలంటూ రాజ్యాంగాన్ని ధిక్కరించే పద్ధతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు కష్టపడి ఈ దేశ ప్రజలకు అందించిన మహోత్తరమైన రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా వీరు వ్యవహరిస్తున్నారని వివరించారు.శాంతి కాముకులైన లంబాడి బిడ్డలు ఏనాడు తమ విచక్షణను కోల్పోయి కోయా గోండు బిడ్డలపై అసహనం వ్యక్తం చేయలేదని. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడలేదాని పేర్కొన్నారు. కోయ గోండు రాజకీయ నాయకులు గతంలో లంబాడిలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని హైకోర్టులో కేసు వేశారు చేశారు అట్టి కేసును హైకోర్టు చట్టబద్ధతలేని వాదనను విచారించలేమని కొట్టివేయడంతో ఈ డిమాండ్ ను కోయ గోండు రాజకీయ నాయకులు వదిలేశారని జైసింగ్ రాథోడ్ పేర్కొన్నారు.కొంతకాలం తర్వాత కొద్దిమంది అగ్రవర్ణ రాజకీయ నాయకుల అండ దండతో సుప్రీంకోర్టులో మరోసారి కేసు వేశారు. ఇది కూడా రాజ్యాంగ విరుద్ధమేనని వివరించారు.నెహ్రూ నాయక్ మాట్లాడుతూ దేశంలో అన్ని కులాల సామాజిక హోదా ఒకే రకంగా లేదు. కొన్ని బీసీ కులాలు కొన్ని రాష్ట్రాల్లో ఎస్సీలు గాను మరికొన్ని రాష్ట్రాల్లో ఓసీ లుగా ఉన్నారు అదేవిధంగా గిరిజన తెగలు సైతం అన్ని రాష్ట్రాల్లో ఒకే రకంగా లేరు. కొన్ని రాష్ట్రాల్లో ఎస్టీ లోను మరియు ఎస్సీ, బీసీ లోను వారి ప్రాంత సామాజిక సంస్కృతిక హోదాను బట్టి కొనసాగుతున్నారు తెలియజేశారు. దేశం మొత్తం స్వాతంత్ర పూర్వం బ్రిటిష్ పాలనలో ఉంటే, తెలంగాణ మాత్రం నిజాం పాలనలో ఉంది. స్వతంత్రం సిద్ధించే నాటికి తెలంగాణ నిజాం పాలనలోనే సంస్థానంగా ఉంది. కనుక లంబాడీలు ఎస్టీ జాబితాలోకి చేర్చడంలో జాప్యజరిగిందన్నారు.రాజ్యాంగ సూత్రాలను అనగా ఆర్టికల్ 342 అనుసరించి మాత్రమే లంబాడీలు ఎస్టీ జాబితాలో నాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేర్చాయి అంతకు ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిటీలు వేసి నిర్ధారించిన తర్వాతనే పార్లమెంట్ బిల్లు అమెండ్మెంట్ ద్వారా లంబాడీలకు ఎస్టీ హోదా దక్కింది.**ఎస్టీ హోదాను కాపాడుకుందాం** తెలంగాణలో 45 లక్షల వరకు ఉన్న లంబాడి గిరిజనులు అన్ని రంగాల్లో వెనుకపడున్నారు. అక్షరాస్యతలో 30 శాతానికి మించి లేరు. విద్యా ఉపాధిలో లో 6శాతం లోపే ఉన్నారు, మెజార్టీ తండాలకు నేటికి ప్రాథమిక పాఠశాలలు, హాస్పిటల్స్, అంగన్ వాడి కేంద్రాలు లేని లేవు, మెజార్టీ లంబాడి బిడ్డలకు పక్క గృహాలు లేవు. తండాల్లో అంతర్గత రోడ్లు మురికి కాలలు అసలే లేవు. నేటికిని లంబాడి బిడ్డలు ఇతర వర్గాల చేతిలో మోసాలకు వివక్షతకు దోపిడికి గురవుతూనే ఉన్నారు. ఇలాంటి పరిస్థితులలో లంబాడీలు ఎస్టీ హోదాను కోల్పోతే భవిష్యత్తు ఆగామ్య గోచరమే అవుతుంది. కనుక లంబాడీల ఎస్టి హోదాను కచ్చితంగా కాపాడుకునేందుకు ప్రతి లంబాడి బిడ్డ శాంతియుత మార్గంలో ప్రతి తండా నుండి అత్యధికంగా తరలివచ్చి 19న జరిగే శాంతి రాలిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## అమరవీరుల స్థూప నిర్మాణ శంకుస్థాపన కొరకై ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను ఆహ్వానించిన షాద్ నగర్ జేఏసీ నేతలు




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 11:** తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి తొలి దశ మరియు మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అమరులను ఎల్లప్పుడూ స్మరించుకునే విధంగా వారి జ్ఞాపకార్థం అమరవీరుల స్థూప నిర్మాణ శంకుస్థాపనకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మరియు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను జేఏసీ నేతలు ఆహ్వానించడం జరిగిందని,ఇందుకు వారు సానుకూలంగా స్పందించారని అన్నారు, అలాగే అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్థూపం దగ్గర నివాళులర్పించి,అట్టి స్తూపం యొక్క నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో నిర్మించబోయే అమరవీరుల స్థూపం చరిత్రలో నిలిచే విధంగా,ఎవరి మనోభావాలు దెబ్బ తినకుండా, తెలంగాణ సాధించడంలో అమరులైన వారినీ స్మరించుకునే విధంగా ఈ స్థూపం ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఏం జనార్ధన్ మాట్లాడుతూ ఈ వారంలోనే ఒక తేదీని ప్రకటిస్తామని, ఆరోజు అమరవీరుల స్థూప నిర్మాణానికి భూమి పూజ చేస్తామని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ లు ముఖ్య అతిథులుగా వస్తారని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి.కరుణాకర్, జేఏసీ కన్వీనర్, గ్రంథాలయ కమిటీ వైస్ చైర్మన్ నక్క బాల్ రాజ్ యాదవ్,గొర్ల రాము,అర్జునప్ప తదితరులు పాల్గొన్నారు.


## నెక్కొండ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితముగా స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ

**- ప్రియదర్శిని యువజన సంఘం కన్వీనర్ చల్లా రఘోత్తం రెడ్డి.**



**తొలిఅక్షరం/ నెక్కొండ సెప్టెంబర్ 11:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెక్కొండ విద్యార్థులకు నెక్కొండ గ్రామ వాస్తవ్యులు రిటైర్డ్ ఏ ఈ, ప్రియదర్శిని యువజన సంఘం కన్వీనర్ చల్లా రఘోత్తం రెడ్డి విద్యార్థులకు ఉచితంగా తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు ఉచితముగా స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేయడం జరిగింది. వీరు గతంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులు అదేవిధంగా గత సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను కూడా అందజేయడం జరిగింది. అంతే కాకుండా సెప్టెంబర్ 5వ తేదీన జడ్పీ ఉన్నత పాఠశాల నెక్కొండలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు కూడా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. రఘోత్తం రెడ్డి చేస్తున్న సమాజ సేవ కార్యక్రమాలను ఉపాధ్యాయులు మరియు సమాజ సభ్యులు కొనియాడారు.ఇంకా మున్ముందు ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని కోరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రఘోత్తం రెడ్డి ని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు, ఉపాధ్యాయ బృందం తో పాటుగా మహమ్మద్ మదార్,ఈదునూరి యాకయ్య,తాళ్లపల్లి భాస్కర్ గౌడ్,పొట్లపల్లి వీరస్వామి, గరికపాటి కృష్ణారావు, పల్సం నరసయ్య, రాపాక ఐలయ్య,నేతుల సారంగపాణి, మరియు ఆవురుపల్లి కేదారి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ల ఆవేదన: మరిపెడ సిడిపిఓకి వినతిపత్రం




**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 11:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల పరిధిలోని చిన్నగూడూరు ఐ సి డీ ఎస్ సూపర్వైజర్ పై తప్పుడు ఆరోపణలు చేసి సహచర అంగన్వాడీ టీచర్ల సంతకాలు ఫోర్జరీ చేసిన విషయం తెలిసి అవి మా సంతకాలు కావని అసలు టీచర్లు సి డి పోకి వినతి పత్రం గురువారం ఇచ్చారు. చిన్నగూడురు డాక్టర్ సూపర్వైజర్ పై స్థానిక ఎస్సీ కాలనీ అంగన్వాడీ టీచర్ కవిత 25 మంది అంగన్వాడీల సంతకాలు ఫోర్జరీ చేసిందని ఆమె సూపర్వైజర్ పై చేసిన ఆరోపణలు తమకు సంబంధం లేదని ఆరోపిస్తూ కొందరు టీచర్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మరిపెడ ఐసిడిఎస్ అధికారికి పిర్యాదు చేశారు దళిత సూపర్వైజర్ శ్రీలత బాధ్యతలు చేపట్టాక అంగన్వాడీ సెంటర్లు బలోపేతమై బాగా నడుస్తున్నట్లు తెలిపారు. సూపర్వైజర్ పై కుల వివక్ష తో అవమానకరంగా, హేళనగా మాట్లాడుతూ కించపరిచి ఆమెను కవిత అండ్ కో ఇబ్బంది పెడుతున్నట్లు సీడీపీఓ కు వివరించారు నకిలీ సంతకాలు చేసిన చిన్నగూడురు ఎస్సీ కాలనీ అంగన్వాడీ టీచర్ కవితపై దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు .

## నోముల మారయ్య మరణం చాలా బాధాకరం

**● టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కొండేటి మల్లయ్య**




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:**నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండలం నిర్నేముల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నోముల మారయ్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కొండేటి లిమల్లయ్య ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జమీరుద్దీన్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మందడి శ్రీనివాసరెడ్డి మహమ్మద్ నాసర్ శేషదాస్ వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహ నోముల లింగస్వామి పూరి వెంకట్ ఊరే వెంకట్ సత్య ప్రకాష్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులు అర్పించిన నకిరేకంటి. మొగులయ్య బిజెపి నాయకులు




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:**మాజీ సర్పంచ్ నోముల మారయ్య పరమపదించారని తెలుసుకొని వారి పార్థీవదేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బిజెపి నాయకులు నకిరేకంటి మొగులయ్య రామన్నపేట బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఏనూతుల సురేష్

## ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంటికి భూమి పూజ

**చేసిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్**



**తొలిఅక్షరం/ నెక్కొండ సెప్టెంబర్ 11:**వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణం లో గుంద్ర పల్లి రోడ్ గవర్నమెంట్ హాస్పిటల్ ముందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు చేవ్వా కిష్టమ్మ వైఫ్ ఆఫ్/సాయిలు కి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,వారి ఇంటి భూమి పూజ చేసి ప్రొసీడింగ్ కాపీ అందచేసిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, పట్టణఅధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సదానందం, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష - రాము, వడ్డే సంతోష్,నేతుల సారంగపాని, ఇటికాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లిలో అరుణ ప్రైవేటు ఆసుపత్రిని సీజ్ చేసిన అధికారులు

**తొలిఅక్షరం/ వేంపల్లి సెప్టెంబర్ 11:-**వేంపల్లి లో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న అరుణ ప్రైవేట్ హాస్పిటల్ ను గురువారం డిప్యూటీ డి ఎం.హెచ్.ఓ ఖాజముద్దీన్ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.అనుమతులు లేకుండా గర్భవతులకు కాన్పులు చేస్తున్నారని గ్రీవెన్స్ లో కలెక్టర్ కు ప్రజల నుండి ఫిర్యాదులు అందాయన్నారు.స్కానింగ్ కు మాత్రమే అనుమతులు ఉన్నా స్టాఫ్ నర్సులతో గర్భవతులకు ఆపరేషన్ లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని ఆయన అన్నారుప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు వెళ్ళవద్దన్న ఆయన కోరారు.

# 13న మున్సిపల్ పార్కులో కుక్కల దత్తత కార్యక్రమం

### అదనపు కలెక్టర్ రెవిన్యూ జె శ్రీనివాస్, లోకల్ బాడీస్, నారాయణ అమిత్



**తొలి అక్షరం/మిర్యాలగూడ, సెప్టెంబర్ 11:** ఇటీవల కాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్న దృశ్య నల్గొండ జిల్లా కలెక్టరేట్ నందు అదనపు కలెక్టర్ (రెవెన్యూ),అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంయుక్తంగా ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి, 13.09.2025 (శనివారం) నాడు ఉదయం గం 7.00 లకు మున్సిపల్ పార్క్, నల్గొండ లో జరగబోయే పప్స్ అడాప్షన్ కార్యక్రమం గురించి వివరించారుఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం జంతువుల పట్ల కరుణాభావాన్ని పెంపొందించడం, అలాగే పెంపుడు జంతువులను కొనుగోలు చేయకుండా అనాథ కుక్క పిల్లలను దత్తత తీసుకోవడం యొక్క ప్రాధాన్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుంది.ఈ కార్యక్రమానికి సమస్త పౌరులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జంతు ప్రేమికులు హాజరై, తమ సహకారం అందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసారు

# రైతులకు యూరియా త్వరితగతన అందించేలా చర్యలు చేపట్టండి

### - పిఎసిఎసి చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి



**తొలి అక్షరం/మరిపెడ సెప్టెంబర్ 11:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతుకు యూరియా బస్తాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పిఎసిఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి అన్నారు ఆయన గురువారం మరిపెడ మండలం ప్రాథమిక సహకార కేంద్ర ఆఫీసులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులెవ్వరు ఇబ్బంది పడకూడదు అని దానికి సంబంధించినటువంటి చర్యలను అధికారులు తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు సొసైటీ ద్వారా రైతుల అందిస్తున్న యూరియా పరిమాణాన్ని పరిశీలించారు యూరియా సరఫర పంపిణీ కోసం పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నాం అన్నారు ప్రతి ఒక్క రైతుకి యూనియన్ దించడం జరుగుతుంది అన్నారు మరిపెడ క్లస్టర్ కు సంబంధించినటువంటి రైతుల వివరాలను సేకరించి అందుకు అనుకూలంగా యూరియాని పంపిణీ చేస్తున్న అన్నారు రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదు ఇబ్బంది పడాల్సిన పని లేదు అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడిఏ విజయ్ చందర్ రెడ్డి ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ తహసిల్దార్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఉపాధికి సహకారం అందిస్తా..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### సయ్యద్ ఆలియా సుల్తాన ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం.



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 11:** మహిళలు ఉపాధి దిశగా నిల తొక్కుకునేందుకు కావలసిన సహకారాన్ని అందిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సయ్యద్ ఆలియా సుల్తానఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి కోర్సులలో శిక్షణ అందిస్తున్నారు. నేడు అంజుమన్ ఫంక్షన్ హాల్ లో నిర్వాహకురాలు ఆలియా సుల్తానా ఆధ్వర్యంలో 300 మంది మహిళలు మహిళలకు వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ విచ్చేసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అక్కడ మైనారిటీ మహిళలకు బీద మరియు పేద మహిళలకు కుట్టు శిక్షణ మరియు బ్యూటీ పార్లర్ కోర్సులలో 60 రోజులు శిక్షణ కొరకు కావలసిన సౌకర్యాలతో పాటు ట్రైనింగ్ సామాగ్రి టీచర్స్ శాలరీ తను తన తరఫున మహిళా మణులకు అందిస్తానని హామీ ఇచ్చారు. దానితోపాటు అంజుమన్ ఫంక్షన్ హాల్ కమిటీ సభ్యులందరూ కలిసి అంజుమన్ ఫంక్షన్ హాల్ ను పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేశారు. ఇందులో ఎంఐఎం నేత గౌస్, మహమ్మద్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మహిళలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ప్రైవేట్ సంస్థకు అప్పగించరాదు

- అధికారులను బెదిరించి కార్మికుల సొమ్ము పక్కదారి
- 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి.
- భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు

**తొలి అక్షరం/నరసింహులపేట సెప్టెంబర్ 11:** భవనిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడం ద్వారా వందలాది కోట్లు నిధులు పక్కదారి పడుతున్నాయని దానిని తక్షణం విరమించుకొని బోర్డు ద్వారానే నిధులను కార్మికులకు అందజేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. కోటంరాజు డిమాండ్ చేశారు. గురువారం నరసింహుల పేట మండల కేంద్రంలో యూనియన్ జిల్లా నాలుగవ మహాసభలు కొండ ఉప్పలయ్య గారె కోటేశ్వరరావు ఎండి ఉస్మాన్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోటాం రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో సెస్ ద్వారా వసులైన సుమారు 6000 కోట్ల రూపాయల నిధులను ప్రైవేటు



సంస్థ అయిన "ట్రియల్ బ్లేజర్" అనే కంపెనీకి అప్పగించారని తెలిపారు. ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం వలన కార్మికుల నిధులు దారి మల్లుతున్నాయని ఆయన అన్నారు. అలా అప్పగించిన రెండు రోజుల్లోనే సుమారు 346 కోట్ల నిధులను ఆ ప్రైవేట్ సంస్థకు మళ్ళించారని ఇది సబబు కాదని అన్నారు. తక్షణం ఆ నిధులను వెనుక్కి తీసుకొని రావాలని కోరారు. ప్రైవేట్ సంస్థలకు అప్పగించడానికి వెంటనే మానుకొని ప్రభుత్వమే వాటి నిర్వహించాలని డిమాండ్ చేశారు. దానిని విరమించుకోకపోతే రాబోయే కాలంలో భవనిర్మాణ కార్మికులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు పదివేలు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికులకు రావాల్సిన ప్రమాద బీమా లను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెబుతున్నారని దీని మూలంగా ప్రైవేటు దళారీలను పెంచి పోషించడం జరుగుతుందని దిన్ని రద్దు చేసి ప్రభుత్వం ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. సి.ఎస్.సి అనే హెల్త్ కంపెనీకి భవన నిర్మాణ కార్మికుల ఆరోగ్య పరీక్షల కోసం ఒక్కరికి 3300 రూపాయలు ఇస్తున్నారని ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 464 కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు. సంక్షేమ బోర్డులో దరఖాస్తు చేసిన వారికి ప్రాథమిక విచారణ చేసి గుర్తింపు కార్డును ప్రతి ఒక్క కార్మికుడికి ఇవ్వాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేసి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, మహిళా కార్మికుల పై జరిగే లైంగిక వేధింపులు అరికట్టాలని కనీస కూలీకి కనీస వేతనం కల్పించాలని వెల్ఫేర్ బోర్డులో దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో క్లెయిమ్ లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరు రాములు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు కుంట ఉపేందర్. సిఐటియు జిల్లా నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, దుండి వీరన్న, గునగంటి మోహన్, బొమ్మన అశోక్ భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు తాడబోయిన శ్రీశైలం, గారె కోటేశ్వరరావు, కూరపాటి వెంకన్న, ఎండి ఉస్మాన్, పొనుగోటి యాదగిరి, మౌలానా సుధాకర్, రాము, బానోత్ శంకర్ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ, విహెచ్పీఎస్,సిపిహెచ్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచి ఇవ్వాలి నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి

### 15న తహసీలార్ కార్యాలయాలను దిగ్గంధనం మరియు 20తేదీన గ్రామ పంచాయతీల ముందు జరిగే దీక్షలను విజయవంతం చేయండి

### మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు..

### యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 11:** వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు 6000 చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచి ఇవ్వాలని కండరాల క్షీణతతో పూర్తిగా మంచానికి పరిమితమైన వికలాంగులకు 15వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేస్తామని ఎంఆర్పిఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ హెచ్చరించారు.గురువారం రోజు భువనగిరి పట్టణంలోని ఎస్వీ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ



సెప్టెంబరు 15వ తేదీన మండల రెవెన్యూ కార్యాలయాల దిగ్బంధనం మరియు 20వ తేదీన గ్రామ పంచాయతీల ముందు జరిగే దీక్షలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచి ఇచ్చేవరకు కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం వేలాదిమంది వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులతో ఎమ్మార్వో కార్యాలయాలను వేలాదిమంది పెన్షన్ దారులతో దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీతో ప్రత్యక్ష యుద్ధం చేయడం కోసం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మొండి వైఖరి మార్చుకొని వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచి ఇవ్వాలని మరియు నూతన పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని వదిలే ప్రసక్తి లేదని అన్నారు. సెప్టెంబరు 15న ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి మరియు 20వ తేదీన గ్రామ పంచాయతీల ముందు జరిగే దీక్షలను విజయవంతం చేయడం కోసం వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులు వేలాది మందిగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ, గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, సూరారం రాజు మాదిగ, బాలేంల నరేష్ మాదిగ, గూడెపు నరేష్ మాదిగ, పారుపల్లి రాములు,నడుమల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో స్పెషల్ టీచర్లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలి

**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 11:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న ప్రయివేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో స్పెషల్ టీచర్ లను నియమించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రయివేట్,ఎయిడెడ్ పాఠశాలాలలో లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.కోవిడ్ అనంతరం పిల్లల మానసిక స్థితిలో అనేక మార్పులు వస్తున్నవి.అటిజం,మేదోపరమైన వైకల్యం, సెరిబ్రాల్ పాల్సి,వినికిడి లోపం,అభ్యాస వైకల్యాలు, ప్రవర్తన భావోద్వేగ వైకల్యం,ఇంద్రియ లోపాలు వంటి అనేక రకాల వైకల్యాలతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారు.పాఠశాలల్లో విద్యను అభ్యశిస్తున్న విద్యార్థుల ప్రవర్తనను అర్థం చేసుకునేందుకు వీలుగా పిల్లల వైద్యులు, డెవలప్మెంట్ పీడియాట్రీషియన్స్, స్పీచ్ మరియు లాంగ్వేజీ థెరపిస్టులు, అక్యూపేషనల్ థెరపిస్టులు, బిహేవియర్ థెరపిస్టులు మరియు కౌన్సిలర్స్ నియమించాల్సిన అవసరం ఉంది.2016 ఆర్.పి.డబ్ల్యూ.డి చట్టంలోని సెక్షన్ 16 ప్రకారం ప్రభుత్వ అనుమతి పొందిన విద్యాసంస్థల్లో వైకల్యం కలిగిన విద్యార్థులకు విద్యాను అందించేందుకు చర్యలు తీసుకోవాలి. వైకాల్యం కలిగిన విద్యార్థుల పట్ల ఎలాంటి వివక్షత చూపకుండా సకలాంగులైన విద్యార్థులతో సమాన ప్రాధాన్యత ఇవ్వాలి.2016 ఆర్.పి. డి చట్టం సెక్షన్ 17(ఏ) ప్రకారం పాఠశాలల్లో వైకాల్యం కలిగిన విద్యార్థులను గుర్తించి, వారి ప్రత్యేక అవసరాలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలి. కానీ రాష్ట్రంలో ఎక్కడ కూడా ప్రయివేట్ మరియు ఎయిడెడ్ విద్యాసంస్థల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు చదువు చెప్పేందుకు స్పెషల్ టీచర్ లను నియమించడం లేదు.ఇప్పటికే అనేక పాఠశాలల్లో ఆటిజం, మానసిక వైకల్యం, సెరిబ్రల్ పాల్సి వంటి వైకల్యాలు కలిగిన విద్యార్థులకు అడ్మిషన్స్ తీసుకోవడానికి ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యలు నిరకరిస్తున్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని ప్రభుత్వ అనుమతి పొందిన ప్రతి ప్రయివేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో స్పెషల్ టీచర్స్ లను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని, వైకల్యం కలిగిన విద్యార్థులు వినియోగించుకునే విదంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు, తరగతి గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఎన్ పి ఆర్ డి రామన్నపేట మండల కార్యదర్శి గిరికల లింగస్వామి మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ మండల సహాయ కార్యదర్శి పున్న శ్రీధర్ చంద్రశేఖర్ నగరికంటి రమేష్ బొడ్డుపల్లి అంజయ్య క్యాస నాగేష్ తదితరులు పాల్గొన్నారు



# సాదా బైనామా అమలుకు దారి సుగమం.!

- పార్కులకు నిర్మాణం కోసం రూ.4 కోట్లు మంజూరు
- మున్సిపాలిటీ అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు.!
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెల్లడి.!



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 11:** సాదా బైనామా అమలుకు దారి సుగమం అయ్యిందని,ఇందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్ద మనసుతో అలోచించి చారిత్రక నిర్ణయం తీసుకుందని ఇది హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు...గురువారం క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి సాదాబైనామాలు,మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన వాటి గురించి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,,,రాష్ట్ర ప్రభుత్వం సాదా బైనామా అమలుకు ఒక పరిష్కారం మార్గం చూపడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.భాగంగా 9 లక్షల దరఖాస్తులు పరిష్కారం కానున్నాయని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.2020 నాటికి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న సాదా బైనామాల అంశంతో ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అలాగే మున్సిపాలిటీ అభివృద్ధిలో మరిన్ని నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా 4కోట్ల నిధులతో 7,9,10,వార్డులలో పార్కుల నిర్మాణం చేపట్టబోతున్నామని ఎమ్మెల్యే అన్నారు.హెచ్ఎమ్.డిఎ.నుండి అదనంగా మరమ్మతుల కోసం రూ.2కోట్ల 80 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.తద్వారా మున్సిపాలిటీలో శరవేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కావాలసినన్ని నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కే చెన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి, వీరేశం, హరినాథ్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, నరసింహ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, గిరిజన నేత రఘునాయక్, ముబారక్ అలీ ఖాన్,లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్థుల కబంధ హస్తాల్లో ప్రకృతి సంపద

**• ఉద్యోగంతో సంతృప్తి పడకుండా అవినీతికి చేతులు చాచడమేంటి? • అత్యాశకు వెళ్ళి అక్రమాలకు పాల్పడుతున్న నాయకులు,పాలకులు.! • దోపిడీ వ్యవస్థ తప్ప మరొకటి లేదు • భవిష్యత్తు తరాలకు భూములు కొంటే ఎలా..? • నేపాల్‌కు పట్టిన గతే భవిష్యత్తులో మనకు పడుతుంది • షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు హెచ్చరిక**



**తొలి అక్షరం/షాద్ నగర్,సెప్టెంబర్ 11:** సాగు భూమి పూర్తిగా వ్యాపారస్తుల పరమైపోయిందని,పేదల అవసరాలను సాకుగా తీసుకొని నేడు చాలామంది రియల్ వ్యాపారస్తులు రెచ్చిపోతున్నారని మండిపడ్డారు నియోజకవర్గం మాజి ఎమ్మెల్యే బక్కని నర్సింలు..భూదాన్ వ్యవహారం,రియల్ ఎస్టేట్ అక్రమాలపై గురువారం ఆయన స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆచార్య వినోబాభావే భూదాన ఉద్యమంలో పేదలకు పదివేల ఎకరాలు దారా దత్తం చేశాడని గుర్తు చేశారు.అలాంటి భూములను నేడు చాలామంది రియల్ ఎస్టేట్ వ్యాపారం ముసుగులో ఎన్నో భూములు అధికారుల,పాలకుల దాహంతో మాయమైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ పాలనలో ధరణిని సాకుగా చూపి వేల ఎకరాలు అన్యక్రాంతమైయ్యానని ఆగ్రహం చెందారు.ప్రతి భూమిని ఇంటి స్థలంగా మార్చితే పచ్చని నేలల్లో పంటలు ఎలా పండుతాయని బక్కని ప్రశ్నించారు.లక్ష్యం కోసం ఏర్పాటుచేసిన భూదాన ఉద్యమ భూములు అసైన్డ్ భూములు ఇతరత్రా ప్రజా భూముల విషయంలో కూడా అధికారులు పాలకులు నాయకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండడంతో వాటి రూపురేఖలు మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తే వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తారని మండిపడ్డారు.బతకడానికి డబ్బులు సంపాదించుకుంటే చాలని వందల వేల ఎకరాలు సంపాదించి ప్రభుత్వ నిబంధనలకు పర్యావరణానికి విరుద్ధంగా వ్యవహరించవద్దని బక్కని నరసింహులు కోరారు.అడ్డగోలు సంపాదన మోజులో పడి భవిష్యత్తు తరాలను నాశనం చేయొద్దని ఆయన కోరారు.సంపాదనకు హద్దు లేకుండా చేసుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అగరగామిగా ఉండాలని ప్రయత్నిస్తూ పర్యావరణాన్ని నాశనం చేస్తూ పచ్చని నేలల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న పాపం ఊరికే పోదని ప్రకృతి అనేది ఒకటి ఉంటుందని అన్నారు.మన కుటుంబాలకు అవసరమైనంత మాత్రమే సంపాదించడం ధర్మం అని కొంతకన్నా ఎక్కువ సంపాదిస్తే అది అధర్మమవుతుందని దానివల్ల వినాశనం తప్పదని బక్కని నరసింహులు ఆధ్యాత్మిక ధోరణితో హెచ్చరించారు.ఇలాగే ఉంటే నేపాల్ కు పట్టిన గతే మన రాష్ట్రానికి పట్టిన ఆశ్చర్యపోనవసరం లేదని అన్నారు.భవిష్యత్తులో భూమిలేని నిరుపేదలే ఎదురు తిరిగే అవకాశాలు లేకపోలేదని ప్రజాస్వామ్యంలో ప్రకంపనలు రాక తప్పవని నేపాల్,శ్రీలంక,పాకిస్తాన్ లాంటి దేశాలు ఏమయ్యాయో గ్రహించాలని హితవు పలికారు.ప్రకృతి సంపద ఎప్పటికీ మానవుడి పరం కాలేదని వినాశకాలే విపరీత బుద్ధి అని ఈ సందర్భంగా బక్కని చెప్పుకొచ్చారు.ఈ మీడియా సమావేశంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అనుమారీ వెంకటయ్య, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకంలో అర్హులెవరు? పెత్తనం ఎవరిది?

**• ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ • స్థానిక లీడర్ల ఆధిపత్యంతో అర్హులకి దక్కని లబ్ధి • పేదల హక్కు తిరిగి సాధించాలంటే ఎంపిక విధానాన్ని పునఃనిర్వచించాలి • నిజమైన లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపట్టాలి • ఇందిరమ్మ పథకంలో ఎంపికలో పారదర్శకత లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం**




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 11:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన పథకాలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల కలలకి రూపం ఇవ్వాల్సింది. కానీ కొన్ని ప్రాంతాల్లో ఈ పథకం ఆశించిన విధంగా అమలవడం లేదని ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. అర్హులైన పేదవాడికోసం అందించాల్సిన ఇళ్లు.. స్థానిక శాసకుల, సీనియర్ లీడర్ల ఆధిపత్యానికి బలైపోతున్నాయని వాస్తవాలు బయటపడు తున్నాయి. ఈ పథకం ద్వారా వాస్తవమైన గృహరహితులకు ఇంటి కల నెరవేర్చాలన్న ఉద్దేశం ఉన్నా, ఎంపిక ప్రక్రియలో పారదర్శకత లేకుండా పలుచోట్ల పైరవీలు, పరిచయాలు, రాజకీయ సమీకరణాలు ప్రభావితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో అర్హత ఉన్న వారు కోలుకోలేని అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారు.అర్హత ఉన్నా పత్రాలు సమర్పించినా %ో% మా పేర్లు లిస్ట్‌లో రావడం లేదు. కానీ అర్హత లేని వాళ్ల పేర్లు ఎలా వచ్చాయి? అంటూ పలువురు నిరాశ చెందిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై పలు రాజకీయ విశ్లేషకులు స్పందిస్తూ ...ఇందిరమ్మ పథకం నైతిక బాధ్యతతో అమలవ్వాలి. స్థానిక నేతల హస్తక్షేపం తప్పనిసరిగా నియంత్రించాలి.అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సమగ్ర పరిశీలన జరిపి పునర్వ్యమర్శించాలని సూచిస్తున్నారు.ప్రస్తుత పరిస్థితిని పరిశీలించిన ప్రభుత్వానికి కలెక్టర్లు, తహసీల్దార్లు, గ్రామ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. వాస్తవంగా అర్హత ఉన్న గృహరహిత పేదవారిని గుర్తించి, వారికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇది పేదల పథకం. ఇది రాజకీయంగా కాకుండా మానవతా దృష్టితో అమలవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. పైరవీలకు తావు లేకుండా, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా ఒక నిఖార్సైన అర్హత ఆధారిత విధానంతో ఇళ్లను కేటాయిస్తేనే ఇందిరమ్మ పథకం ఆత్మ సార్థకమవుతుందని ప్రజలు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు . కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్హులకు పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య డిమాండ్ చేస్తుంది లేని పక్షంలో రానున్న స్థానిక ఎలక్షన్లో ప్రజలు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి నమ్మే ప్రసక్తిలో లేరని ఆకాష్ నాయక్ తెలియజేశారు.

# దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**• షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 11:** దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని శ్రీ అంబ భవాని మాత దేవాలయం అభివృద్ధికి ఫరూక్ నగర్ పిఎసిఎస్ చైర్మన్ బక్కన్న యాదవ్, కొందుర్గు పిఏసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, కేశంపేట పిఏసిఎస్ చైర్మన్ జగదీశ్వర్, చేగూరు పిఏసిఎస్ చైర్మన్ అశోక్ 2 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు ఈ విరాళాన్ని గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా శ్రీ అంబ భవానీ మాత దేవాలయం చైర్మన్ ముత్యాల రాజుకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... ప్రాచీన దేవాలయాలు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తాయని అన్నారు. పురాతన దేవాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు దేవాలయాలలో భక్తులకు కావలసిన వసతులను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అందులో భాగంగానే అంబా భవాని మాత దేవాలయానికి ప్రభుత్వం 50 లక్షల రూపాయల విధులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు ప్రభుత్వం అందిస్తున్న విధులకు దాహతల సహకారం తోడైతే ఆలయాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని సూచించారు. అంబా భవాని మాత దేవాలయం అభివృద్ధికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలను అందజేయడం అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. మనం ఎంత సంపాదించామనేది ప్రధానం కాదని సమాజానికి మన వంతుగా ఏం చేస్తున్నామన్నది ముఖ్యమన్నారు అనంతరం ఆలయ అభివృద్ధికి విరాళాన్ని అందించిన దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శివకుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కావలి శ్రీశైలం, మాజీ వార్డు సభ్యుడు నారం శ్రీపాదరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నారం పెంట రెడ్డి ఆర్ల యాదయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామాల ప్రతి ఒక్క దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి భూ రికార్డులను ప్రామాణికంగా రూపొందించాలి

**• జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




**తొలి అక్షరం/ములుగు జిల్లా సెప్టెంబర్ 11:** ములుగు జిల్లా కేంద్రంలో గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ఆర్డీఓ వెంకటేష్ లతో కలిసి సాదాబైనామాల దరఖాస్తుల పై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ మండలాల్లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు భూ పరమైన వివాదాలు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి రెవెన్యు సదస్సులో వచ్చిన సాదాబైనామ కు సంబందించిన దరఖాస్తులు ఎన్ని అందులో ఎన్ని నోటీసులు జనరేట్ చేసి సర్వే ప్రక్రియ పూర్తి చేశారు ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయి పెండింగ్ కి గల కారణాలను కలెక్టర్ అన్ని మండలాల తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు ఎక్కువ పెండింగ్ ఉన్న మండలాల్లో ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు ఆర్డీఓ లాగిన్ లో ఉన్న విరాసిత్ మిస్సింగ్ సర్వే నెంబర్లు పేరు సర్ నెమ్ తదితర పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని తెలిపారు ప్రతి ఒక్క దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి భూ రికార్డులను ప్రామాణికంగా రూపొందించాలని అదేవిధంగా భూ భారతి అప్లికేషన్‌లో నమోదవుతున్న సాదా బైనామాలు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ గ్రీవెన్స్ దరఖాస్తులు వాటి పరిశీలన ధృవీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.తహసీల్దార్లు కలెక్టరేట్ కార్యాలయ పర్యవేక్షకులు రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు

# కాంగ్రెస్ మైనార్టీ నేత జామ్రుద్ ఖాన్ కూతురు వివాహ వేడుకలు

**హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి**

**మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి కాశీనాథ్ రెడ్డి తదితరుల రాక**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 11:**

షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు జమ్రుద్ ఖాన్ కూతురు వివాహానికి షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితర నాయకులు నిఖా వేడుకలకు హాజరయ్యారు. నియోజకవర్గానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు అదేవిధంగా రాజకీయ నాయకులు మీడియా ప్రతినిధులు వ్యాపార వేత్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఏపీలో 12 జిల్లాల కలెక్టర్లు బదిలీ

**తొలి అక్షరం/ఉరవకొండ సెప్టెంబర్ 11:-** ఏపీలో 12 జిల్లాల కలెక్టర్లు బదిలీఅయ్యారు. వీరిలో పార్వతీపురం మన్యం కలెక్టర్‌గా ప్రభాకర్‌రెడ్డివిజయనగరం కలెక్టర్‌గా రామసుందం రెడ్డితూర్పుగోదావరి కలెక్టర్‌గా కీర్తి చేకూరి గుంటూరు కలెక్టర్‌గా తమీమ్ అన్సారియాపల్నాడు కలెక్టర్‌గా కృతిక శుక్లా బాపట్ల కలెక్టర్‌గా వినోద్ కుమార్ ప్రకాశం కలెక్టర్‌గా రాజాబాబు నెల్లూరు కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా అన్నమయ్య కలెక్టర్‌గా నిషాంత్ కుమార్‌కర్నూలు కలెక్టర్‌గా ఎ.సిరిఅనంతపురం కలెక్టర్‌గా ఆనంద్ సత్యసాయి కలెక్టర్‌గా శ్యాంప్రసాద్

# ఉచిత బస్సులలో పెరిగిన మహిళల రద్దీ


**అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని డిమాండ్.**

**తొలి అక్షరం/రైల్వే కోడూరు సెప్టెంబర్ 11:-** రైల్వే కోడూరు పట్టణంలో ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభమైన తర్వాత మహిళా ప్రయాణికుల రద్దీ గణనీయంగా పెరిగింది.ఉదయం, సాయంత్రం పీక్ అవర్స్‌లో బస్సులు కిక్కిరిసి పోవడంతో ప్రయాణికులు ఫుట్‌పాత్‌లపై కూడా నిలబడి ప్రయాణం చేస్తున్నారు.దీనివల్ల ఎప్పటికప్పుడు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రత్యేకంగా ఉద్యోగాలు, కాలేజీలు, పాఠశాలలకు వెళ్లే మహిళలు, విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్సుల్లో కూర్చునే సీట్లు దొరకకపోవడం, గేట్ల వద్ద అధిక రద్దీ కారణంగా ఎక్కడం,దిగడం కష్టంగా మారిందని వారు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో మహిళా ప్రయాణికులు ప్రభుత్వం తక్షణమే మరికొన్ని అదనపు బస్సులు నడపాలని డిమాండ్ చేస్తున్నారు. అలా చేస్తేనే ప్రమాదాలు తగ్గి అందరికీ సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# శ్రీవారి మేల్చాట్ వస్త్రాలకు రూ.43.45 లక్షలు విరాళం

**తొలి అక్షరం/తిరుమల సెప్టెంబర్ 11:-** తిరుమల శ్రీవారికి ఒక సంవత్సరం పాటు వినియోగించే 55 సెట్‌ల మేల్చాట్ వస్త్రాలకు అయ్యే రూ.43.45 లక్షలను వారణాసికి కాశీమఠం మఠాధిపతి శ్రీమద్ సమ్యమీంద్ర తీర్థ స్వామీజీ మార్గదర్శకత్వంలో ఆ మఠం ప్రతినిధి కే.నారాయణ షెనోయ్ అనే భక్తుడు బుధవారం విరాళంగా అందించారు.ఈ విరాళానికి సంబంధించిన డీడీని శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జ్యోతుల నెహ్రూ, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.







# ‘తెలుసు కదా’ టీజర్..

## తన మార్క్ డైలాగులతో అదరగొట్టిన సిద్ధు!

యువ హీరో సిద్దు జొన్నలగడ్డ నటిస్తున్న కొత్త చిత్రం ‘తెలుసు కదా’. అక్టోబర్‌లో విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లను చిత్ర బృందం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా తాజాగా సినిమా టీజర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చింది. ఈ టీజర్‌లో సిద్దు మరోసారి తనదైన శైలి డైలాగ్ డెలివరీతో, ఎనర్జీతో ఆకట్టుకున్నారు.టీజర్ విడుదల చేయడంతో సినిమా ప్రచార కార్యక్రమాలు అధికారికంగా ప్రారంభమైనట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 17న థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహిస్తుండటం విశేషం.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇందులో సిద్దు సరసన ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. ‘కేజీఎఫ్’ చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన శ్రీనిధి శెట్టి, మరో ప్రముఖ నటి రాశి ఖన్నా కథానాయికలుగా కనిపించనున్నారు. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# ఎవరో వచ్చి నా స్థానం లాక్కుంటారని భయపడ్డా : సమంత



ఒకప్పుడు వరుస సినిమాలు, బ్లాక్‌బస్టర్ హిట్లు, టాప్ జాబితాలో స్థానం... వీటినే విజయానికి కొలమానంగా భావించానని అగ్ర కథానాయిక సమంత అన్నారు. తన స్థానాన్ని ఇంకెవరైనా భర్తీ చేస్తారేమోనన్న భయంతో, తన ఆత్మగౌరవాన్ని పూర్తిగా నంబర్లతోనే ముడిపెట్టి చూశానని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. నిర్మాతగా ‘మా బంగారు తల్లి’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో, తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన కెరీర్, వ్యక్తిగత ఆలోచనలపై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.గతంలో తన ఆలోచనా విధానం గురించి వివరిస్తూ, “గ్యాప్ లేకుండా సినిమాలు చేయడమే సక్సెస్ అని బలంగా నమ్మేదాన్ని. ఏడాదికి ఐదు సినిమాలు విడుదలైన రోజులు కూడా ఉన్నాయి. దాన్నే పెద్ద విజయంగా భావించి అపోహ పడ్డాను. ఎప్పుడూ టాప్ 10 నటీనటుల జాబితాలో ఉండాలని, భారీ బ్లాక్‌బస్టర్లు అందుకోవాలని లెక్కలు వేసుకునేదాన్ని” అని సమంత గుర్తుచేసుకున్నారు.అయితే, ఇప్పుడు తన ఆలోచనల్లో పూర్తి మార్పు వచ్చిందని సమంత స్పష్టం చేశారు. “గత రెండేళ్లుగా నేను సినిమాలు చేయలేదు. టాప్ 10 జాబితాలో కూడా లేను. నా దగ్గర రూ. 1,000 కోట్ల సినిమాలు లేకపోయినా, ఉన్నంతలో చాలా సంతోషంగా జీవిస్తున్నాను. ఒకప్పుడు నా స్థానాన్ని ఎవరైనా భర్తీ చేస్తారేమోనని నిరంతరం భయపడేదాన్ని. నా ఆత్మగౌరవం మొత్తం ఆ నంబర్ల మీదే ఆధారపడి ఉందని అనుకునేదాన్ని. కానీ ఇప్పుడు ఆ ఆలోచనా ధోరణి నుంచి పూర్తిగా బయటకు వచ్చేశాను” అని ఆమె తెలిపారు.ప్రస్తుతం నటనకు కొంత విరామం ఇచ్చిన సమంత, నిర్మాతగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. త్వరలోనే ఆమె నిర్మించిన ‘మా బంగారు తల్లి’ చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు

# పేరు మార్చుకున్న లిటిల్ హార్ట్స్ బ్యూటీ..



గాయనిగా కెరియర్ మొదలుపెట్టి అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ సినిమాతో హీరోయిన్ గా మారిన శివాని నాగారం గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తాజాగా వచ్చిన ‘లిటిల్ హార్ట్స్’ సినిమాతోనే వెలుగులోకి వచ్చిన ఈమె ఈ సినిమాతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది. ముఖ్యంగా అటు సోషల్ మీడియాలో కూడా ఫాలోవర్స్ భారీగా పెరిగిపోయారని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా ఈ ఒక్క సినిమా విజయం సాధించడంతో ఈమె పేరు మార్చుకున్నట్లు సమాచారం. మరి శివాని నాగారం పెట్టుకున్న కొత్త పేరు ఏంటి ? ఎందుకు తన పేరును మార్చుకుంది? అనే విషయం ఇప్పుడు చూద్దాం.. అసలు విషయంలోకి వెళ్తే.. సాధారణంగా ఏ రంగంలో అయినా సరే వ్యక్తులు అదృష్టం కోసం తమ పేర్లను మార్చుకోవడం లేదా తమ పేరులోని అక్షరాలను మార్చుకోవడం లాంటివి చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే లిటిల్ హార్ట్స్ సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న శివాని కూడా తన పేరును మార్చుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. దీంతో ఈ విషయం కాస్త ఇప్పుడు ట్రెండింగ్ టాపిక్ గా మారిపోయింది. అసలు విషయంలోకి వెళ్తే.. సరైన సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న ఈ ముద్దుగుమ్మ.. లిటిల్ హార్ట్స్ తో సంచలన విజయం అందుకుంది. కేవలం రూ.2కోట్ల బడ్జెట్ తో వచ్చిన ఈ సినిమా ఏకంగా రూ.20 కోట్లకు పైగా వసూలు చేసింది. థియేటర్లలోకి వచ్చి వారం కూడా కాలేదు అప్పుడే సంచలనం సృష్టిస్తోంది. మరోవైపు ఈ సినిమాలో మౌళి సరసన హీరోయిన్ గా శివానీ కాత్యాయని ఆకుల పాత్ర పోషించి.. తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాలో తన నటనతో అందర్నీ అలరించడమే కాకుండా ఈమె పోషించిన ఈ పాత్ర కూడా ఈమెకు మంచి పేరు తీసుకు వచ్చింది. పైగా ఈ సినిమాలో ఈమె పేరు మీద ఉన్న రెండు పాటలు కూడా భారీ ప్రేక్షక ఆదరణ సొంతం చేసుకున్నాయి. దీంతో ఈ పాత్ర ఈమె పై శాశ్వత ముద్ర వేసిందని చెప్పవచ్చు. అందుకే కాత్యాయని పాత్రకు వచ్చిన స్పందనను చూసి శివాని తన అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ.. తన ఇంస్టాగ్రామ్ హ్యాండిల్ ను శివాని నుండి కాత్యాయని ఆకులగా మార్చుకుంది. ప్రస్తుతం ఈ పేరు తనకు ఇష్టమైన పేరుగా మారిపోయింది అని..ఈ పాత్ర పై ప్రేక్షకులు చూపించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని తెలిపింది. ఇలా అభిమానుల ఆదరణను చూసి తన పేరును మార్చుకోవడంతో అభిమానులు కూడా ఈమె నిర్ణయం పై ప్రశంసలు కురిపిస్తున్నారు. మొత్తానికి అయితే శివాని ఇప్పుడు తన పేరును మార్చుకొని కాత్యాయని ఆకుల గా మారిపోయింది మొత్తానికైతే ఒక్క సినిమా విజయంతో ఆ సినిమాలోని పాత్రని ఇప్పుడు తన పేరుగా మార్చుకున్న ఈమెకు మునుముందు ఎలాంటి అవకాశాలు లభిస్తాయో చూడాలి.

# తెరపై అద్భుతాలు చేసే ‘మిరాయ్’



ఈ మధ్య కాలంలో ఆడియన్స్ ని థియేటర్స్ కి రప్పించడమనేది ఒక ప్రధానమైన టాస్క్ గా మారింది. థియేటర్స్ కి ఆడియన్స్ రావాలంటే .. రావాలని వాళ్లకి అనిపించాలంటే, ఆ సినిమాలో కొత్తగా ఏదో విషయం ఉండాలి. ఈ సినిమాను థియేటర్ లో చూస్తేనే బాగుంటుందనే నమ్మకం కలగాలి. అద్భుతమైన విజువల్స్ తెరపై పండుగ చేస్తాయని అనిపించాలి. అప్పుడే థియేటర్స్ కి జనాలు వస్తున్నారు. అలాంటి ఒక బలమైన నమ్మకాన్ని కలిగించిన సినిమాగా ‘మిరాయ్’ కనిపిస్తోంది. ‘మిరాయ్’ .. అర్థమేదైనా సౌండింగ్ తో ఈ టైటిల్ కనెక్ట్ అయింది. పోస్టర్లు .. ట్రైలర్ మరింత బజ్ ను క్రియేట్ చేస్తూ వెళ్లాయి. ‘హనుమాన్’ సినిమాతో తేజ సజ్జ సంపాదించుకున్న క్రేజ్ .. విశ్వప్రసాద్ వంటి నిర్మాత ఈ సినిమాను నిర్మించడం .. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను రిలీజ్ చేస్తుండటం .. సోషియో ఫాంటసీని టచ్ చేయడం .. విజువల్స్ పరంగా అద్భుతాలు చేయనుండటం .. ఈ సినిమాపై అంచనాలు పెంచుతూ వెళ్లాయి. ఇక మంచు మనోజ్ విలనిజం అదనపు బలంగా మారనుంది. రేపే ఈ సినిమా థియటర్లలో దిగనుంది. ఈ కథపై నిర్మాత విశ్వప్రసాద్ బలమైన నమ్మకంతో ఉన్నారు. ఎందుకంటే క్రితం ఏడాది తాను నిర్మించిన మూడు సినిమాలు భారీ నష్టాలను తెచ్చిపెట్టాయని ఆయన ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. అయినా ఆయన వెనకడుగు వేయకుండా చేసిన సాహసం ఇది. ఆయన లాంటి ఒక నిర్మాత ఇండస్ట్రీకి చాలా అవసరమనే అభిప్రాయాలు వినిపించాయి. మరి భారీ అంచనాల మధ్య విడుదలవుతున్న ఈ సినిమా, ఆయనను నష్టాల భారీ నుంచి బయటపడేస్తుందేమో చూడాలి.

# చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ... ఉబ్బితబ్బిబ్బవుతున్న పొలాకి విజయ్



మెగాస్టార్ చిరంజీవి స్టెప్పులకు దర్శకత్వం వహించడం ప్రతీ డ్యాన్స్ మాస్టర్‌కు ఒక చిరకాల స్వప్నం. అలాంటి అరుదైన గౌరవాన్ని యువ కొరియోగ్రాఫర్ పొలాకి విజయ్ దక్కించుకున్నారు. ఆయన తన ఆరాధ్య నటుడైన చిరంజీవి పాటకు కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడంతో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. చిన్నప్పటి నుంచి తాను ఎవరినైతే చూసి స్ఫూర్తి పొందానో, అలాంటి వ్యక్తికే డ్యాన్స్ కంపోజ్ చేయడం దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నానని సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు.ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి హీరోగా, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో ‘మన శంకర వరప్రసాద్ గారు’ అనే చిత్రం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నయనతార కథానాయికగా నటిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ప్రస్తుతం ఓ కీలకమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు నృత్యరీతులు సమకూర్చే బాధ్యతను పొలాకి విజయ్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా విజయ్ తన ఎక్స్ ఖాతాలో ఓ భావోద్వేగభరితమైన పోస్ట్ పెట్టారు.“చిన్నప్పటి కల ఇది. ఎవరి డ్యాన్స్ చూసి పెరిగానో, ఎవరి స్టెప్పులతో డ్యాన్స్‌పై ఇష్టం పెంచుకున్నానో, ఎవరిని చూసి ఇండస్ట్రీకి రావాలని బలంగా అనుకున్నానో, అలాంటి డ్యాన్స్‌కు దేవుడైన మెగాస్టార్ చిరంజీవి గారికి కొరియోగ్రఫీ చేసే అవకాశం రావడం దేవుడిచ్చిన పెద్ద బహుమతి. 2025 నా జీవితంలో మరిచిపోలేని సంవత్సరం అవుతుంది,” అని విజయ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. తన చిరకాల స్వప్నం నెరవేరడానికి కారణమైన దర్శకుడు అనిల్ రావిపూడితో పాటు నిర్మాతలు సుస్మిత, సాహు గార్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భారీ రేటుకి ‘అఖండ 2’ ఓటీటీ రైట్స్



నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో రాబోతున్న ‘అఖండ 2’ చిత్రం విడుదల కాకముందే సంచలనాలు సృష్టిస్తోంది. ఈ సినిమా డిజిటల్ ప్రసార హక్కులను ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ కైవసం చేసుకున్నట్లు టాలీవుడ్‌లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ డీల్ విలువ రూ. 80 కోట్లకు పైగా ఉంటుందని సమాచారం. బాలకృష్ణ కెరీర్‌లోనే ఒక సినిమాకు ఓటీటీ రూపంలో ఇంత భారీ మొత్తం రావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.గతంలో వచ్చిన ‘అఖండ’ చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. ఆ సినిమాకు కొనసాగింపుగా వస్తున్న ‘అఖండ 2’పై ప్రేక్షకులు, వ్యాపార వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకునే నెట్‌ఫ్లిక్స్ ఇంత పెద్ద మొత్తానికి హక్కులను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ డీల్ విషయం ఫిల్మ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.మరోవైపు, ఈ చిత్రాన్ని ముందుగా దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదల చేయాలని నిర్మాతలు భావించారు. అయితే, అదే రోజున పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న ‘ఓజీ’ కూడా విడుదల కానుండటంతో, బాక్సాఫీస్ వద్ద పోటీని నివారించేందుకు ‘అఖండ 2’ విడుదలను వాయిదా వేస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయి.‘సింహా’, ‘లెజెండ్’, ‘అఖండ’ వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత బాలయ్య–బోయపాటి కలయికలో వస్తున్న ఈ చిత్రాన్ని 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ అచంట, గోపీచంద్ అచంట నిర్మిస్తున్నారు. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని నందమూరి సమర్పకురాలిగా వ్యవహరిస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్, సంయుక్తా మీనన్ హీరోయిన్లుగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు సంజయ్ దత్, ఆది పినిశెట్టి కీలక పాత్రల్లో కనిపించనున్నారని తెలుస్తోంది. ఎస్.ఎస్. థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.